# కర్నూలు । నంద్యాల వార్త

1 మే , 2023 సోమవారం పేజీలు 4


## ఆన్‌లైన్, కరెంటు బుకింగ్ ద్వారా ఆర్జిత, స్పర్శదర్శనం టికేట్లు



**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్30,ప్రభాతవార్త** శ్రీశైలమహపుణ్యక్షేత్రంలో నేటి నుండి అన్ని ఆర్జితసేవలు మరియు శ్రీస్వామివార్ల స్పర్శ దర్శనం టికేట్లను భక్తులకు ఆన్‌లైన్,కరెంటు బుకింగ్ ద్వారా రూ.150/-ల రుసుముతో గల శ్రీఘ్రదర్శనం మరియు రూ.300/-ల రుసుముతో గల అతిశ్రీఘ్రదర్శనం టికేట్లను ఆన్‌లైన్‌లో పాటు కరెంటు బుకింగ్ ద్వారా కూడా పొందవచ్చునని ఈ టికెట్లులో 30శాతము టికెట్లు ఆన్‌లైన్లలో ఇవ్వబడగా, తక్కిన 70 శాతం టికెట్లు కరెంటు బుకింగ్ ద్వారా జారీ చేయడం జరుగుతుందని శ్రీశైలం దేవస్థానం ఈఓ ఎస్.సుదనకుంట లవన్న తెలిపారు.దేవస్థానం వెబ్‌సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.శ్రీశైలదేవస్థానం.ఓఆర్‌జి ద్వారా భక్తులు ఆయా టికేట్లను ముందస్తుగా పొంద వచ్చునని చెప్పారు.మే మాసానికి సంబం దించిన ఆర్జితసేవా మరియు శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం టికెట్లు ఏప్రిల్ 25 వతేది నుండి ఆన్‌లైన్‌లో ఉంచడం జరిగిందని పేర్కన్నారు.సామాన్య భక్తులు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా సౌకర్యవంతంగా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా ఆర్జితసేవలు మరియు శ్రీస్వామివార్ల స్పర్శ దర్శనం టికెట్లు జారి విషయంలో నేటి నుంచి అందుబాటులో ఉంచడం జరుగుతుందని వ్యాక్యనించారు.వారంలో నాలుగు రోజులపాటు అనగా మంగళ, బుధ, గురు, శుక్రవారాలలో మధ్యాహ్నాం 2గంటల నుంచి 4 గంటల వరకు భక్తులకు ఉచితంగా కల్పించబడుతున్న శ్రీస్వామివార్ల స్పర్శద ర్శనం యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు.కాగా ఆర్జితసేవ కర్తలు మరియు స్పర్శదర్శనం టికెట్ పొందిన వారు విధిగా ఆన్‌లైన్ ద్వారా పొందిన టికెట్ ప్రింట్ కాపీని(హర్డ్‌కాపీని)ఆదార్ ఒరిజనల్ కార్డు వెంట తెచ్చుకోవలసి ఉంటుందని పేర్కన్నారు. అన్ని ఆర్జితసేవలు విడతల వారిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సేవా కర్తలు వారి సేవా సమయం కంటే 15 నిమిషాలు ముందుగా ఆర్జితసేవా క్యూలైన్ ప్రవేశద్వారం వద్ద రిపోర్టు చేయవలసి ఉంటుందని తెలిపారు.ఆన్‌లైన్ ద్వారా పొందిన ఆయా టికేట్లను స్కానింగ్ జరిపిన తదుపరి మాత్రమే ఆర్జితసేవాకర్తలను మరియు స్పర్శదర్శనం టికేట్లు పొందిన వారిని అనుమతించడం జరుగుతుందని పేర్కన్నారు.సేవాకర్తలు తప్పని సరిగా ఆధార్ గుర్తింపు కార్డు ఉండాలని చెప్పారు.ఈ సేవల పొందగోరు భక్తులు గమనించి దేవస్థానంకు సహకరించాలని తెలిపారు.

## పోటీలను ప్రారంభించిన భరత్



**కర్నూలు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో టీజీవి స్పోర్ట్స్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కేపీఎల్ సీజన్ 2 క్రికెట్ పోటీలను కర్నూలు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టీజీ భరత్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జంకేర్ కామినేని హాస్పిటల్స్ అధినేత డాక్టర్ చంద్రశేఖర్, పోటీల నిర్వహకుడలు పార్థు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువనేత టీజీ భరత్ క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రికెట్ పోటీలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా స్వయంగా బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. అనంతరం జరిగిన సమావేశంలో టీజీ భరత్ మాట్లాడుతూ నగరంలోని అవుట్డోర్ స్టేడియంలో కర్నూల్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. ప్రతి ఒక్కరూ క్రీడలను తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని ఆయన సూచించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడి ఎంచుకున్న రంగాలలో రాణిస్తారని ఆయన వివరించారు. కర్నూల్ నగరంలో క్రీడల అభివృద్ధికి తమ వంతు సహకారం నిరంతరం ఉంటుందని ఆయన తెలియజేశారు. క్రీడల్లో జయాపజయాలతో సంబంధం లేకుండా క్రీడల్లో పాల్గొన్నమా లేదా అన్నది ముఖ్యంగా భావించాలని చెప్పారు. ఇలాంటి టోర్నమెంట్లలో పాల్గొనడం వల్ల నూతన స్నేహితులు పరిచయమవుతారని ఆయన అన్నారు.



# తగ్గేదేలే.. నారా లోకేష్..!

- బిసీలకు వైసిపి ప్రభుత్వం అన్యాయం చేసింది
- దళితులను అవమానించింటే నిరూపించూ
- నారా లోకేష్ సవాల్.!







**టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చేపట్టి నుంచి వైసిపి ముఖ్యమంత్రి పాదయాత్రను అడ్డుకోవడానికి అనే కుట్రలు పన్నినా, నా పాదయాత్రను ఆపడం నీవల్ల కాదని,భయం నా బయోడేటాలోనే లేదు, నాపై 20 కేసులు పెట్టారు, అయినా ఈ లోకేష్ భయపడే ప్రసక్తి లేదు తిరిగి వడ్డీతో సహ చెల్లిస్తానని, వైసిపి కుక్కలకు ఒక్కటే చెప్తున్నా నేను తగ్గేదేలే..! అని ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆరోపించారు. దళితులపై నేను మాట్లాడిన మాటలను ఎడిటింగ్ చేశారు. జగన్ సతీమణి వైఎస్ భారతి దగ్గరుండి చేశారని, ఎడిటింగ్ చేసే టప్పుడు కాస్త చూసుకొని ఎడిటింగ్ చేయాలని, నేను సభలో దళితులను అవమానించి ఉంటే చపట్లు ఎందుకు కొడుతారు అది కూడ తెలియకుండ విడియో ఎడిటింగ్ ఏలా చేశారని, నేను నిజంగా దళితులను అవమానించినట్లు నిరూపిస్తే రాజకీయానికి రాజీనామ చేస్తా, మీరు నిరూపించకుంటే మీ పత్రికలు, ఛానెళ్లు, రాజకీయాలకు రాజీనామ చేస్తారా అని సవాల్ విసిరారు.**

**ఎమ్మిగనూరు క్రైం, ప్రభాతవార్త:**

అధికారంలోకి రాగానే టిడ్కో ఇళ్లు పూర్తి చేసి ప్రజలతో గృహ ప్రవేశం చేసే భాద్యత నాది అన్నారు. అదేవిదంగా ఆర్‌డిఎస్ ప్రాజెక్టు,గురురాఘవేంద్ర ప్రాజెక్టు పెడింగ్ పనులు కూడ పూర్తి చేసే భాద్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందన్నారు. టిపిడి హయంలో బనవాసి ప్రాంతంలో 10వేల మందికి ఉపాధి కల్పిం చేందుకు టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేసేందుకు 96 ఏకరాలు భూమిని కేటా యించింది. కానీ ఈ వైసిపి ప్రభుత్వం వెనక్కి తీసుకుంద న్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ భూమిని తిరిగి తీసుకువచ్చి టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగాలు ఇపిస్తామని హమీ ఇచ్చారు. చేనేతలు ఇంట్లో స్వంత మగ్గాలు ఉంటే వారికి 200 యూనిట్లు ఉచిత కరెంట్ ఇచ్చే భాద్యత కూడ తీసుకుంటానని తెలిపారు. తాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం కోసం గుడికల్ గ్రామంలో ఎస్ఎస్ ట్యాంక్ ఏర్పాటు చేసి తాగునీటి ఎద్దడి లేకుండా చేసి ప్రతి ఇంటికి ఉచిత నీటి కోళాయి ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకుం టామని తెలిపారు. ఆదేవిధంగా బీసిలను వైసిపి ప్రభుత్వం అణచివే సిందని, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిసిలకు రక్షణగా ఒక చట్టం తీసుకువస్తానని, అదేవిధంగా న్యాయపో రాటం కోసం అయ్యే ఖర్చు కూడ టిడిపి ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో భారీ భారీ మెజార్టీతో టిడిపి జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అంటూ నినాదా లు చేస్తూ సెల్ఫీ దిగి సభ ముగించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బివి.జయనాగేశ్వర రెడ్డి,జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియా, బిటి నాయుడు, పాల్గొన్నారు.

## అకాలవర్షంతో.. అందోళనలో రైతాంగం..!



**పగిడ్యాల, ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలోని వివిధగ్రామాల్లో అకాలం వర్షం కురువడంతో రైతులు అందోళన చెందుతున్నారు. రెండురోజులుగా కురిసిన భారీవర్షానికి వరిధాన్యం, మొక్కజ్నొ పంట తడిసిపోవడంతో అరబెట్టారు. అశాజనకంగా పంటలు దిగుబడి వచ్చిందనీ అశించిన నేపథ్యంలో పంటనూర్పిడిచేసి అరబెట్టిన సమయంలో కురిసిన వర్షానికి ధాన్యం తడిసిపోవడంతో రైతులు నిరాశకు గురయ్యారు. " మూల్గేనక్కపై తాటికాయపడ్డ " చందంగా రైతుల పరిస్థితి నెలకొందనీ విచారం వ్యక్తం చేస్తున్నారు. పంటలు తడిసిపోవడంతో రైతులు నష్టపోకుండా రాష్ట్రప్రభుత్వం పండించిన పంటలకు గిట్టుబాటు ధరకల్పించి రైతులను అదుకోవాలనీ రైతుల సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ఉత్సాహం.. ఉరకలు

**ఎమ్మిగనూరు, ఏ ప్రిల్ 30 ప్రభాతవార్త:** యువగళం పాదయాత్రకు జనం పోటెత్తారు. మండే ఎండలను లెక్కచేయకుండా జాతీయ రహదారిపై 4కి.మీ మేర జాతరను తలపించారు. మహిళలు, యువత, వృద్దులు, లోకేష్‌తో అడుగు కలిపారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శుక్రవారం ఎమ్మిగనూరులో సాగింది. మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బివి.జయనాగేశ్వర రెడ్డి అపూర్వస్వాగతం పలికారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో తరలిరావడంతో రహదారి జనసంద్రంగా మారింది. నారా లోకేశ్ రాకకోసం టిడిపి శ్రేణులు మండుటెండను లెక్కచేయకుండా రహదారిపై ప్రజలు వేచి చూశారు. యువ నేత రాగానే పూలవర్షం కురిపించారు. బాణసంచా పేల్చుతూ, డప్పు వాయిద్యాలతో హోరెత్తించారు. వేలాదిగా తరలివచ్చిన జనం నారా లోకేశ్ ను చూడగానే కేరింతలు కొడుతూ, విజయసంకేతాలు చూపిస్తూ నినాదాలు చేశారు.





### ఫుల్‌జోష్‌లో తెదేపా...

# అంతర్మధనంలో వైకాపా..!

- రాబోయే ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉంటుందో...

**2019లో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా 23సీట్లే రావడంతో నిరాశకు లోనైంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో అయితే వైకాపా క్లీన్ స్వీప్ సాధించింది. ఆ ఓటమి నుంచి తెదేపా గుణపాఠాలు నేర్చుకుంటూ రాను రాను తమ వ్యూహాలకు పదును పెడుతూ వైకాపా ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతూ ప్రజలలో తెదేపా పట్ల సానుభూతిని పెంచుకుంటూ రాబోయే ఎన్నికల్లో విజయం తమదే అన్న ఫుల్‌జోష్‌లో ముందుకెళ్తుంది. ఇక వైఎస్ఆర్ పార్టీ గత ఎన్నికల్లో సంపూర్ణ మెజారీతో అధికారంలోకి వచ్చినప్పటికి సంక్షేమ పథకాలకే ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపట్టకపోవడం, పన్నుల భారాలు, తెదేపా నాయకులపై దాడులు వంటి సంఘటనలతో ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడడంతో అంతర్మనధంలో పడ్డ వైకాపా దాన్ని సరిదిద్దుకునేందుకు నానా పాట్లు పడుతోంది.**

2లో

**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 30, ప్రభాతవార్తః** అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలోను వైకాపా ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సంక్షేమ పథకాలను అందజేస్తూ ముందు కెళ్తుంది. రాష్ట్ర విభజనతో ఆర్థిక వనరులను ఏపీ అధిక భాగం కోల్పోయింది. అసలే అంతంత మాత్రంగా ఆదాయ వనరులతో ఉన్న ఏపీ ప్రభుత్వంపై ఉరుము ఉరిమి మంగళం పడ్డట్టుగా కరోనాతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఆర్థిక వనరులు సమకూర్చుకోవడానికి ప్రజలపై భారాలు మోపాల్సి వచ్చింది. ఇంటి పన్ను, చెత్తపన్ను, విద్యుత్తు చార్జీలు, ఇంధన ధరలు పెంచాల్సి రావడంతోపాటు ఉద్యోగుల్లో అసంతృప్తి, యువతకు ఎలాంటి ఉద్యోగ ప్రకటనలు ప్రకటించక పోవడంతో సామాన్య ప్రజలు, యువత, ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇక ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ పన్షన్ స్కీం, నెలనెలా జీతాలు ఇవ్వక పోవడతో ఉద్యోగులు ప్రభుత్వం ఢీ అంటే ఢీ అన్న విదంగా వ్యవహరిస్తున్నారు. ఆ వ్యతిరేక ప్రభావం జిల్లాతో పాటు నియోజకవర్గాల్లోను పడింది. గడపగడపకు మన ప్రభుత్వం, జగనే మా భవిష్యత్తు, వార్డు పర్యటనలకు వెళ్లిన వైకాపా ప్రజాప్రతినిదులు, నాయకులను సమస్యలపై ప్రజలు నిలదీస్తుండ దంతో ఏం చెప్పాలో ఏం చేయాలో తెలియక ఇబ్బందులు పడుతు న్నారు. ఇక తెదేపా ప్రజా వ్యతిరేకతను తమకు సానుకూలంగా మలుచుకునేందుకు వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు, పాదయాత్రలు చేపట్టి దూసు కెళ్తుంది. సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని వైకాపా ప్రజాప్రతినిధులు భావిస్తుండగా ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేకతే తమను గెలిపిస్తాయన్న భావనలో తెదేపా నాయకులు ఉన్నారు. గత ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకున్న వైకాపా మారుతున్న పరిస్థితుల దృష్ట్యా అన్ని నియోజకవర్గాల్లో గెలుపు కోసం గట్టిగా పోరాడాల్సి వస్తోంది. ముఖ్యంగా ఆయా నియోజకవర్గాల్లో స్థానిక నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం, పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలకు పార్టీలో ఎలాంటి గుర్తింపు లేకపోవడం వంటి ఎన్నో కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.. ఇక అధికారంలోకి రాబోయేది తెదేపానే...

## క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం - టీజీ భరత్



**కర్నూలు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** కర్నూల్ నగరంలో క్రీడల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని కర్నూల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టీజీ భరత్ అన్నారు. నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో వాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాసవి బ్యాడ్మింటన్ లీగ్ పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు సొమిసెట్టి నవీన్ కుమార్,వాసవి సేవాదళ్ అధ్యక్షు లు పాలూరి కిషోర్, కార్యదర్శి లగిశెట్టి కిషోర్, కోశాధికారి మేడం జగదీష్, మాజీ అధ్యక్షులు శేష పని శెట్టి, కమలాపురం సునీల్ తదితరులు పాల్గొ న్నారు. కర్నూల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టీజీ భరత్ మాట్లాడుతూ నగరంలో వాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ పోటీ లను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలి యజేశారు. గతంలో వాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారని, ప్రస్తుతం బ్యాడ్మింటన్ పోటీలను కూడా నిర్వహించడం అభినందనీ యమని చెప్పారు. స్వతహాగా తాను కూడా బ్యాడ్మింటన్ క్రీడాకారుడినని, సౌత్ జోన్ వరకు బ్యాడ్మింటన్ ఆడానని గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడని ఎంచుకొని అందు లో రాణించాలని ఆయన సూచించారు.ముఖ్యంగా క్రీడల్లో పాల్గొనేవారు బాడీ ఫిట్నెస్ పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని.. అప్పుడే క్రీడల్లో రాణించే దుకు అవకాశం ఉంటుందని చెప్పారు. వాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాసవి బ్యాడ్మింటన్ లీగ్ పోటీల్లో ప్రథమ బహుమతిగా 15000 రూపాయలు, ద్వితీయ బహుమతిగా పదివేల రూపాయలను తనవంతుగా అందజేస్తా నని ఆయన వివరించారు. ఈ సందర్భంగా వాసవి సేవా దళ్ ప్రతినిధులు మాట్లాడుతూ నగరంలో తాము చేపడుతున్న కార్యక్రమాలకు యువనేత టీజీ భరత్ అందిస్తున్న సహకారం మరువలేనిది అని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఆయన సహకారం ఇలాగే ఉండాలని కోరారు.

## ఏడు నెలల బాలుడు అపహరణ

- సిసి ఫుటేజ్ ఆధారంగా విచారణ చేస్తున్న పోలీసులు



**మంత్రాలయం,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుంగభ ద్ర గ్రామంలో ఏడు నెలల బాలుడిని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించి నట్లు రైల్వే ఎస్ఐ సుబ్బరాయుడు విలేకరులకు తెలిపారు .వివరాల మేరకు తుంగభద్ర రైల్వే సమీపంలో గత కొంతకాలంగా భిక్షాటన చేస్తూ దంపతులు జీవిస్తున్నట్లు చెప్పారు. ఈ దంపతుల మూడవ సంతానమైన బాలుడిని శనివారం వేకువజాము నాలుగు గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు పేర్కొన్నారు. తమ కుమారుడు తమ పక్కన లేకపోవడంతో ఖంగారు పడిన దంపతులు సమీపంలో కొంతమంది వ్యక్తులను,హోటల్ వారిని అడిగినట్లు వెల్లడించారు.ఓ బాలుడిని ఇద్దరు వ్యక్తులు స్కూటర్‌పై తీసుకెళ్ళినట్లు హోటల్ వారు చెప్పడంతో దంపతులు రైల్వే పోలీసులను ఆశ్రయించారు. దంపతుల ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించారు.రైల్వే పోలీసులు, మంత్రాలయం పోలీసులు ఆదివారం సిసి ఫుటేజ్‌ను పరిశీలించారు.గుంతకల్ రైల్వే సిఐ సురేష్‌బాబు,ఎస్ఐ రమేష్‌బాబు,మంత్రాలయం సిఐ శ్రీనివాసులు, మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు ఆధ్వర్యంలో సిసి ఫుటేజ్‌ను పరిశీలించారు.ఇద్దరు వ్యక్తులు బాలుడిని అపహరించినట్లు సిసి ఫుటేజ్‌లో గుర్తించారు.త్వరలోనే ఇద్దరు నిందితులను పట్టుకొని బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తామని పోలీసులు తెలిపారు.

# జగన్నాసురుడి రాక్షసపాలన విముక్తి కాబోతుంది..!

- తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్ ప్రజలకేమి చేస్తారు
- ల్యాండ్, ఇసుక, ప్రభుత్వ భూములు మాఫియాయే జగన్ పాలన
- నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి గౌరు, ఫరూక్, బీసీ, భూమా, సుబ్బారెడ్డి, చరితమ్మ

**జగన్‌పై నిప్పులు చెరిగిన టీడీపీ నాయకులు**



**నంద్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్తః** రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుందని ల్యాండ్ మాఫియా, ప్రభుత్వభూములు, దేవుని మాన్యాలు,మసీదు మాన్యాలు, భూకబ్జాలు ధ్యేయంగా తనఅనుచరులతో చేపిస్తూ ధనార్జనే ధ్యేయంగా చేస్తూ పేద ప్రజలపాలిట పన్నుల భారంమోపి జగన్నాసురుడి రాక్షసత్వంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనకు అంతం అయ్యేరోజు దగ్గరలో ఉందని నంద్యాల జిల్లా టీడీపీనాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఓ హాలులో నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి, పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎమ్మెల్సీ ఎన్.ఎండీ. ఫరూక్, మాజీ ఎమ్మెల్యేలు నంద్యాల భూమా బ్రహ్మానందరెడ్డి,బనగానపల్లె బీసీ.జనార్ధన్‌రెడ్డి, పాణ్యం గౌరు చరితారెడ్డి, డోన్ నియోజకవర్గ ఇంచార్జి ధర్మవరం సుబ్బారెడ్డితోపాటు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.ఈసందర్భగా వారు మాట్లాడుతూ అధికారం కోసం జగన్మో హన్‌రెడ్డి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నాడని ఆరోపించారు. 2019లో కోడికత్తి కేసు, బాబాయ్ హత్య కేసులో సానుభూతి సంపాదించి ఒక్కసారి ముఖ్యమంత్రి అయ్యాడని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈనాలుగేళ్ల కాలంలో కూల్చడాలు, అవినీతి ఆరోపణలతో నిండుకుపోయిందన్నారు. నిరుద్యోగులకు పది సంవత్సరాల పాటు ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తాననిచెప్పి మాట తప్పాడటా... సీపీఎస్ వారంలో రద్దు చేస్తానని మాట తప్పాడు. ఉద్యోగస్తులకు డీఏలు, పీఆర్‌సీలు ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. టీడీపీ హయాంలో టిడ్కో గృహాలు 90శాతంపూర్తి చేస్తే ఈ నాలుగేళ్లలో ఒక్క పని పూర్తి చేయకపోవడం విశేషమన్నారు. రాష్ట్రంలో మద్యం బ్రాండ్‌ల దుకాణాల్లో ఎవరైనా ఫోన్ పే గాని డెబిట్, క్రెడిట్ కార్డులు ఉపయోగించడం చూశారా...నగదు ఇస్తేనే మందు లభ్యమవుతుందని ఈమద్యం బ్రాండ్‌లలో ఎందరో తాగి అనారోగ్యాల పాలయ్యారని విమర్శించారు. ఊరూరా బెల్టు షాపులు పెట్టి ఏరులై పారేలా చేస్తున్నాడన్నారు. నంద్యాల జిల్లాలో లా అండ్ ఆర్డర్ ఉందా అంటూ ప్రశ్నించారు. నడిరోడ్డుపై కానిస్టేబుల్ ను హత్య చేస్తే, అబ్దుల్ సలాం ఆత్మహత్యపై ప్రభుత్వం ఇంతవరకు చలించలేదన్నారు. రోజుకొక మర్డర్, అత్యాచారాలు జరుగుతుంటే ఎంపి, ఎమ్మెల్యే ఏమిచేస్తున్నారంటూ ఫరూక్ ప్రశ్నించారు. భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో ఎమ్మెల్యే, ఎంపి ఏమి అభివృద్ధి సాధించారని చర్చకు రమ్మని ఎన్నిసార్లు పిలిచినా రాకపోవడం ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సొంతపార్టీ కౌన్సిలరే ఎవరి కాళ్లు పట్టుకోవాలా మా వార్డు అభివృద్ధికి అంటూ ప్రశ్నించడం పరిపాలనకు అద్దం పడుతుందన్నారు. మున్సిపల్ కమిషనరు టౌన్‌లోని ఓ వ్యక్తితో ఫోనులో మాట్లాడిన విధానం అందరు విన్నారని నంద్యాలలో పరిపాలన ఎలా కొనసాగుతుందో దీన్ని బట్టి అర్థమవుతుందన్నారు. నేటికి నంద్యాలపట్టణంలో తాగునీటి సమస్య తీరలేదన్నారు. వైఎస్ఆర్ పార్టీ పతనం ప్రారంభమైందని చంద్రబాబు సభలకు ప్రజలు వస్తున్న తీరు చూసి ఈసారి ముక్యమంత్రిగా చంద్రబాబు ఎన్నిక ఖాయమని పేర్కొన్నారు. యువనాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర పట్ల ప్రతి నియోజక వర్గంలోని ప్రస్తుత ఎమ్మెల్యేల పరిస్థితి గుండెల్లో రైళ్లు పరిగెట్టే విధంగా ఉందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీపార్టీకి ప్రజలు పట్టం కట్టే రోజు దగ్గరలోనే ఉందని పేర్కొన్నారు.

### పరీక్షల్లో ఫైయిల్ అయ్యానని.. మనస్తాపంతో ..

# విద్యార్థి ఆత్మహత్య

**కోడుమూరు పట్టణంలోని కెవిఆర్ జూనియర్ కళాశాలకు చెందిన ఇ.ఉదయ్‌కుమార్ గౌడ్ (17) ఆది వారం తెల్లవారు జామున ఉరివే సుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి.**



**కోడుమూరు,ఏప్రిల్30, ప్రభాతవార్తః** ఇటీవల ప్రకటించిన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఉదయ్‌కుమార్ ఫైయిల్ అయ్యాడు. ఇంటర్‌లో సిఇసి గ్రూపు చదువు తున్నాడు. మొదటి, ద్వితీయ శ్రేణిల్లో చదువుతున్నా పరీక్షల్లో వరుసగా ఉత్తీర్ణత సాధించ లేక పోయ్యాడు. దీంతో పరీక్షల్లో రాణించలేదని తీవ్ర మనస్తాపానికి లోనయ్యాడు. దీనిని అవమానంగా బావించిన ఆ విద్యార్థి నేటి తెల్లవారు జామున ఇంట్లో ఎవరిలేని సమయంలో ఉదయ్ కుమార్ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదం డ్రులు అనీల్‌గౌడ్,సువర్ణమ్మలు ఇంట్లో ఫ్యాన్‌కు వెలాడుతున్న ఉదయ్‌ని చూసి నిర్ఘాంతులయ్యారు. అలాగే వారు ఉంటున్న ఇరుగుపొరుగుతో పాటు ఉదయ్ తోటి స్నేహితులు అంతా వెంటనే అక్కడికి వచ్చి నిన్నటి వరకు అందరితో పలకిరించిన ఉదయ్ ఉదయమే శవమై కనిపించడంతో తీవ్రంగా విలపించారు. పరీక్షల్లో పాస్ కాక పోయిన అదే పరీక్షలను మళ్లీ కట్టుకొని పరీక్షలు రాయమని చెప్పామని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం శవం పోస్టు మార్టం నిమ్మిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 330వ ఆరాధానోత్సవాలు

**బనగానపల్లె, ఏప్రిల్30, ప్రభాతవార్త:** కాలజ్ఞాన తత్వవేత్త శ్రీ వీరాట్ పోతులూరి వీరబ్రహ్మే ంద్రస్వామి నడయాడి కాలజ్ఞానం రచించిన చరిత్ర పుణ్యస్థలమైన బనగానపల్లె పట్టణంలో బ్రహ్మంగారి 330వ ఆరాధానోత్స వాలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. పట్టణంలోని వీరబ్రహ్మే ంద్రస్వామి ఆలయాల్లో ఉదయం నుంచే స్వామివారికి సుప్రభాతసేవ, పంచామృతాభిషేకోత్తర శతమాన పూజలు, మహా ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఆరాధానోత్స వాల్లో ప్రధానంగా పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మంగారు గోవుల కాపరిగా నివసించిన శ్రీ గరిమిరెడ్డి అచ్చమాంబ దేవాలయం లో ఉదయం 10గంటలకు శ్రీ బ్రహ్మంగారి 330వ సంవత్స రపు జీవసమాధి జ్ఞాపిక పతాకాలకు ఆలయ ప్రధాన అర్చకుడు చిరంజీవి ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ పతాకాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లి శ్రీ బ్రహ్మంగారి శివలింగ ప్రతిష్ఠ చేసిన ప్రథమ పీఠం నేలమఠం వద్దకు తీసుకువెళ్లి అక్కడ ధ్వజస్తంభానికి నిలబెట్టారు. ఈ కార్యక్రమంలో నేలమఠం ఆలయ ప్రధాన అర్చకుడు మఠం శ్రీనివాసులచారి, చేతన్, వెంకటాచారిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మంగారు కాలజ్ఞానం రచించిన రవ్వలకొండ పై వెలుగుచూసి బ్రహ్మంగారి గుహల వద్ద భక్తుల పూజలందు కుంటున్న శ్రీ వీరప్ప య్యస్వామి ఆలయంలో పీఠాధిపతులు శ్రీశ్రీ జ్ఞానేశ్వరనందస్వామి, శ్రీ జ్ఞానేశ్వరిమాత వారి ఆధ్వర్యంలో స్వామివారిరకి పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజా హోమాలు నిర్వ హించారు. ఆరాధా నోత్సవాల్లో పాల్గొన్న భక్తుల కు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేం ద్రస్వామి నిత్యాన్న దాన సత్రం, కాశిరెడ్డినాయన సత్రాల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



## ఫుల్‌జోష్‌లో తెదేపా.. అంతర్మధనంలో వైకాపా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అన్న ధీమాతో పార్టీ టిక్కెట్ల కోసం ఆ పార్టీ నాయకులు మధ్య పోటీ అధికమైంది. కొన్ని నియోజకవర్గాల్లో ఇద్దరు నుండి ముగ్గురు తామే పోటీలో ఉన్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు. ఇక జంప్ జిలానీల సంగతి కూడా చెప్పుకోవాలి. తాను ఉన్న పార్టీ తరుపు ప్రచారం చేసుకుంటూనే తనకు పార్టీ టిక్కెట్ ఇస్తుందో లేదో అన్న అనుమానంతో పక్కచూపులు చూస్తూ సరైన సమయం చూసుకుని గోడలు దూకే జంప్ జిలానీల సంగతి సరేసరి. ఇక కాంగ్రెస్, జనసేన, భాజపా, సీపీఎం, సీపీఐపార్టీలు ఉన్నా ఆ పార్టీలు నాయకులు బరిలో ఉంటారో లేదో కూడా తెలియని పరిస్థితి. ఉన్నా ఆపార్టీలు ఏదో ఒక పార్టీకి మద్దతు ప్రకటించడమో లేక ఎన్నికల్లో పొత్తుల్లో భాగంగా స్నేహ ధర్మం అంటూ బరిలో నుండి తప్పుకునే అవకాశాలే ఎక్కువ. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికి అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు తామే అభ్యర్థులమంటూ ప్రచారం చేసుకుంటూ ఇప్పటికే హడావుడి చేస్తున్నారు. చూడాలి మరి ఏ పార్టీ తరుపున అభ్యర్థి బరిలో ఉంటాడో.. గెలుపు ఎవరిని వరిస్తుందో.. ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో.. ప్రజలు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో చూడాలి అంతవరకు వెయిట్ అండ్ సీ..

## బలిజ సంఘం ఆర్థిక సహాయం

**అవుకు, ఏప్రిల్30, ప్రభాతవార్త:** అవుకు మండలం సింగనపల్లె గ్రామానికి చెందిన చొక్కల చిన్నరామసుబ్బయ్యకు ఆదివారం బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అవుకు బలిజ సంఘం పెద్దలు బాధితుడి స్వగృహానికి వెళ్లి బాగోగులు తెలుసుకున్నారు. బాధితుడికి అధైర్యపడవద్దని బలిజ సంఘం సభ్యులు అండగా ఉంటారని ధైర్యం చెప్పారు. అనంతరం అవుకు బలిజ సంఘం తరుపున ఆయనకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అవుకు బలిజ సంఘం ప్రెసిడెంట్ కునుకుంట్ల రమణ, సెక్రటరీ దంతెల రమణ, జాయింట్ సెక్రటరీ వేటూరి రమణ, ట్రెజరర్ జక్కా మధు, సలహాదారులు శనగల వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు మామిళ్ల సుబ్బన్న, కాపు సంక్షేమ సేన నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు గుర్రాల రామాంజనేయులు, కాపు సంక్షేమ సేన సంఘం సైనిక దళం కన్వీనర్ గాజుల కృష్ణకుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కునిగారి హరిప్రతాప్, నట్వా సురేష్, బండి ఉపేంద్ర, కడప భాస్కర్, కొన్నపాటి రామకృష్ణ, వార్డుమెంబర్ పాశల జయనాగేంద్ర ప్రసాద్, ఆకుల బుల్లెట్ రాజు, శ్రీనివాసులు, సింగనపల్లె గ్రామస్తులు వెంకటసుబ్బయ్య, రామసుధాకర్, రమేష్ బాబు పాల్గొన్నారు.



### పన్ను రాయితీ కి విశేష స్పందన

**: రూ. 22 కోట్ల ఆస్తి పన్ను చెల్లింపులు**

**కర్నూలు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**

2023-24 సంవత్సరానికి గాను ఆస్తి పన్ను చెల్లింపులు పై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 5% రాయితీకి కర్నూలు నగర ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఏప్రిల్ 30 వరకు ఈ రాయితీ వర్తించగా, నెల రోజుల కాలం లో 22.03 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయి. 2022-23 సంవత్సరం పై 30% వృద్ధి సాధిస్తూ, నగర పాలక సంస్థ చరిత్ర లోనే అత్యంత ఎక్కువ చెల్లింపులు జరిపి సహకరించిన నగర ప్రజలకు కర్నూలునగర పాలక సంస్థ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పన్ను రాయితీ పై నిరంతరం అవగాహన కల్పిస్తూ, ప్రజాలకు సమాచారం అందించిన ప్రెస్, మీడియా మిత్రులకు ధన్యవాదాలు. ఆస్తి పన్ను చెల్లింపు కొరకు అనుక్షణం కృషి చేసిన వాలంటీర్లు, వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీ లకు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లకు, రెవెన్యూ ఆఫీసర్స్ మరియూ సిబ్బందికి, కౌంటర్ సిబ్బందికి, మేనేజర్ మరియు అడిషనల్ కమీషనర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కర్నూలు నగరం అభివృద్ధిపథంలో అడుగులు వేయడానికి నాయకత్వం వహిస్తున్న నగర పాలక సంస్థ జనరల్ బాడీ మరియు ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి

**పత్తికొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**

శ్రీ వాసవి మాత 101వ జయంతి వేడుకలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఈర్లదిన్నె రమేష్ బాబు అధ్యక్షతన స్థానిక కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన, మహామంగళారతి తదితర పూజలు నిర్వహించారు. మహిళలు కోలంట్లు వేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. భక్తులందరు భక్తిశ్రద్దలతో అమ్మవారిని పూజించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, చిత్రాల లక్ష్మినారాయణ, విశ్వనాథ్, బొంతల సుబ్రమణ్యం, రాజనారాయణ, గుప్తా, చెక్క లక్ష్మినారాయణ, పోతుగంటి రమేష్‌బాబు, నాగరాజు, చిట్టెం వీరన్న, చిట్టెం వీరేష్, చిత్రాల చంద్రశేఖర్‌బాబు, సాయినాథ్, డైరెక్టర్ విశ్వనాథ్, మహిళలు తదితరులు పాల్గొననా న్నరు.

## పోలీసు స్పందన తాత్కాలికంగా రద్దు

**నంద్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగే పోలీసు స్పందన సోమవారం తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాలనుండి వ్యయప్రయాసాలతో జిల్లా పోలీసు కార్యాల యానికి రావొద్దని తెలిపారు. ప్రజలు ఫిర్యాదుదారులు ఈవిషయాన్ని గమనించగలరని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంనందు స్పందన కార్యక్రమం జరగకపోయినా జిల్లాలోని సబ్ డివిజను పోలీసు అధికారి కార్యాలయం, ఆయాపోలీసు స్టేషన్లకు వెళ్లి ఫిర్యాదుదారులు అర్జీలు ఇవ్వవచ్చని తెలిపారు. వచ్చే సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు స్పందన కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ఎస్పీ తెలిపారు.



## నిత్యన్నదాన వితరణకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్30, ప్రభాతవార్త :**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణకు వెంకటగిరి వాస్తవ్యులు శిలసాయితేజ కుటుంబ సభ్యులు రూ.5,01,116/-ల విరాళమును ఆలయ ఈఓ సుదనకుంట లవన్న, సహాయ కార్యనిర్వహణాదికారి ఫణిధర్‌ప్రసాద్‌కు సంయుక్తంగా అందజేసారు. ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకొని అనంతరం విరాళం అందజేసారు. తదుపరి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.



## వంతెన నిర్మాణం కోసం వినూత్నరీతీలో నిరసనలు

**పాములపాడు రూరల్, ఏప్రిల్30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జూటూరు-కోల్స్ ఆనందాపురం గ్రామనిర్మాణం కోసం బహుజన్‌సమాజ్‌వాదిపార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థులు వినూత్నరీతీలో బ్రిడ్జి దిమ్మెల క్రింద ఉరి వేసుకొంటు ఆదివారం తమ నిరసనలు తెలియచేశారు. బహుజన్‌సమాజ్‌వాది పార్టీ నందికొట్కూరు నియోజకవర్గం ఇంచార్జ్ స్వాములు మాట్లాడుతూ 2009లో ప్రారంభమైయిన వంతెన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయ్యాయన్నారు. పాత శిధిలావస్థకు చేరుకోవండతో కోల్స్ ఆనందాపురం గ్రామానికి ఆటోలు, మోటారు సైకిళ్లు, ఇతర వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందిగా మారడంతో గ్రామప్రజలు రాకపోకలు కొనసాగించేందుకు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి వంతెన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని వారు కోరారు.

## ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు విద్యాభరోసా

**శిరివెళ్ల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ఇటీవల వెలువడిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పబ్లిక్‌పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులకు విద్యాభరోసా పేరుతో ప్రత్యేకశిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు గంగుల తిమ్మారెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని ఫెయిల్‌అయిన విద్యార్థులు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించిన ప్రతి ఒక్క విద్యార్థి కళాశాలలో జరిగే ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈప్రత్యేక శిక్షణ తరగతులకోసం మే 1నుండి పరీక్షలు పూర్తయ్యే వరకు ఉదయం 8.30గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు నిర్వహించే విద్యాభరోసా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులకు చెప్పి కళాశాలకు పంపించాలని పేర్కొన్నారు. ఫెయిల్ అయ్యామని నిరాశానిస్పృహలకు లోనుకాకుండా ఉన్నత చదువులే ఉత్తమ కొలువులే అనే ధ్యేయంగా పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించవచ్చని ఆయన తెలిపారు.

## విద్యుత్‌షాక్‌గురై గేదెలు మృతి

**పాములపాడు, ఏప్రిల్30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వేంపెంట గ్రామసమీపంలో విద్యుత్‌షాక్‌గురై రెండు గెదెలు మృతి చెందాయి. రైతు శివనాయక్ పొలంలో గుండాలనట్టు గ్రామానికి చెందిన రైతు ఏసేపుకు చెందిన గెదెలు మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్‌ను తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాయి, మృత్యువాత పడ్డ గెదెలకు పశువైద్యకారి భాస్కర్ పోస్టుమార్టం నిర్వహించారు. చనిపోయిన గెదెల విలువ సుమారు 1.20 లక్షలు ఉంటుందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

## మే 4న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని నంద్యాలకు రాక

**నంద్యాల విద్య, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని మే 4వ తేదిన ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాకు రానున్నట్లు జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి రాగిరి వెంకటరమణ తెలిపారు. నంద్యాలలో చురుక్కుగా సాగుతున్న రూ.450కోట్ల నిధులతో నిర్మిస్తున్న మెడికల్‌కళాశాల భవన నిర్మాణాలను పరిశీలించడంతో పాటు ప్రభుత్వాసుపత్రిని సందర్శించనున్నారు. 4వ తేది ఉదయం నంద్యాలజిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ప్రభుత్వాసుపత్రి పరిశీలన ఉంటుంది. అనంతరం మధ్యాహ్నం 2గంటల నుండి కర్నూలుకు వెలుతారు. అక్కడ ప్రభుత్వాసుపత్రిలో లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రేడియో డయాగ్నోస్టిక్ బ్లాక్, పోస్టు గ్రాడ్యుయేషన్, అండర్ గ్రాడ్యుయేషన్ బాలికల హాస్టళ్లను ప్రారంభించనున్నారు. ఆతర్వాత ఆరోగ్యశాఖ ప్రాంతీయ సమావేశాన్ని అధికారులతో నిర్వహించనున్నారు. దీంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో మంత్రి రాకతో వైద్యఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.

## ప్రభుత్వ బాలికల కళాశాలలో చేరండి

**ఆదోనిలీగల్, ఏప్రిల్30, ప్రభాతవార్త ;** పట్టణంలోని ఎస్కేడీ కాలనీలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదో తరగతి పరీక్షా ఫలితాలు విడుదలైన వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సంజన్న ఆదివారం ఒక ప్రకటనలో విద్యార్థులకు సూచించారు. కళాశాలలో నాలుగు గ్రూపులు తెలుగు, ఇంగ్లీష్ మీడియాల్లో ఉన్నాయన్నారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపులు ఉన్నాయన్నారు. ప్రతి గ్రూపులో 88 సీట్లు మాత్రమే ఉన్నాయని, తమ కళాశాలలో 13 మంది అపార అనుభవం గల అధ్యాపక బృందంచే ఉచిత విద్యాబోధన ఉందన్నారు. విద్యార్థినీ, విద్యార్థుల హాజరును క్రమం తప్పకుండా తల్లిదండ్రులకు తెలియజేస్తామన్నారు. వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తామన్నారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహిస్తామన్నారు. అమ్మ ఒడి, స్కాలర్‌షిప్ సౌకర్యం ఉంటుందన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ద్వారా విద్యార్థులు జాతీయ సేవాభావాన్ని కల్పిస్తామని, చక్కటి యూనిఫాం ద్వారా విద్యార్థినీలకు క్రమశిక్షణ, సమన్వయాన్ని పెంపొందిస్తామన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, గ్రంథాలయం సౌకర్యం, సైన్స్‌గ్రూపు తరగతులకు ప్రత్యేక ప్రయోగశాలలు ఉన్నాయన్నారు. విద్యార్థినీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9441156598, 9966766229 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

## పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

**నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం నందమూరినగర్‌లో గడ్డం సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టార్ ఆవశ్య విద్యాలయంకు చెందిన నిరాశ్రయ పేద విద్యార్థులకు ఆదివారం నందనం క్లబ్ నిర్వాహకులు దుప్పట్లను పంపిణీ చేశారు. వాసవిమాత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మీనాక్షి సెల్ పాయింట్ ప్రాంతంలో నందనం క్లబ్ నిర్వాహకులు 70మంది విద్యార్థిని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రంజిత్ కుమార్, శ్రీధర్‌బాబు, ఉమాకాంతయ్య, నరసింహారావు, వెంకటేశ్వర్లు, అయిత రామకృష్ణయ్య, వార్డెన్ నాగలక్ష్మి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు 137వ మేడే వేడుకలను జయప్రదం చేయండి - ఏఐటీయుసీ

**బనగానపల్లె, ఏప్రిల్30, ప్రభాతవార్త:** 137వ మేడే వేడుకలను బనగానపల్లె పట్టణంలో ఏఐటీయుసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయుసీ నాయకులు కోరారు. ఆదివారం పట్టణంలోని ఏఐటీయుసీ కార్యాలయంలో ఏఐటీయుసీ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా బనగానపల్లె ఏఐటీయుసీ అధ్యక్షులు జి.కుళాయిస్వామి, ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, ఏఐటీయుసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.శివబాలకృష్ణలు మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో ఉన్నటువంటి ఆటో, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు మరియు అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు కదంతొక్కి మేడే వేడుకలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దేశానికి చేస్తున్న అన్యాయం గురించి కార్మికుల కోడ్స్ రద్దు గురించి కాంగ్రీ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దించాలని మేడే రోజును స్పూర్తిగా తీసుకుని ప్రతిఒక్క కార్మికుడు కేంద్ర ప్రభుత్వం పై పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు కాలింగిరి రాముడు, సీపీఐ నాయకులు శివనాగయ్య, ఏఐటీయుసీ రవి తదితరులు పాల్గొన్నారు.

## సీల్డ్ కొటేషన్ల కోసం ఆహ్వానం

**గడివేముల, ఏప్రిల్30, ప్రభాతవార్త ;** మండలంలోని గడిగరేవుల గ్రామంలో వెలిసిన శ్రీ దుర్గాభోగేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు సదరు దేవస్థానమకు సంబంధించి 01 ఏప్రిల్ 2023 నుంచి 31-03-2024 తేదీ వరకు దేవస్థానంకు గల పడితరము స్టోరుకు అవసరమైన పూజా సరుకులు సరఫరా చేసేందుకు, ఆహ్వాన పత్రికలు, ఫ్లెక్సీ బోర్డులు, గోడ పత్రికలు, రశీదు పుస్తకాలు తదితరవి ప్రింటింగ్ చేసేందుకు గానూ సీల్డ్ కొటేషన్లు నిర్వహిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కొటేషన్లు పొందుటకు మే 5వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సీల్డు కొటేషన్లు సమర్పించేందుకు చివరి తేదీ మే 15వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సమయం ఉందన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక దుర్గా భోగేశ్వరస్వామి దేవస్థానాన్ని సంప్రదించాలని సూచించారు.

## ప్రతి విద్యార్థికి విద్యకానుకను అందజేస్తాం

**గోనెగండ్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి జగనన్న విద్యాకానుక కిట్‌లను అందజేస్తామని ఎంఈవో వినోద్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గోనెగండ్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సరిపడ విద్యాకానుక కిట్‌లు ఎంఆర్‌సీ చేరాయన్నారు. పాఠశాలలు ప్రారంభం కాగాను విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులకు 5971, విద్యార్థినీలకు 5901 మొత్తం 11880కిట్‌లు వచ్చాయని తెలిపారు.

## వైభవంగా ప్రతిష్టాకార్యక్రమాలు

**పాములపాడు, ఏప్రిల్30, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన పాములపాడులోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆధ్వర్యంలో వినాయక విగ్రహప్రతిష్ట, శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి విగ్రహప్రతిష్ట కార్యక్రమాలు ఆదివారం ఘనంగా జరిగాయి. పురోహితులు, ఇంద్రకంటి కోదండరామశర్మ, నాగేంద్రశర్మ, సీతారామశర్మ ప్రతిష్టా కార్యక్రమాలను వేదమంత్రాలతో నిర్వహించారు.



## ఘనంగా శ్రీశ్రీ జయంతి వేడుకలు

**పత్తికొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక శాంతి టాలెంట్ స్కూల్‌లో(అరసం) ఆధ్వర్యంలో శ్రీశ్రీ 113వ జయంతి వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి అధ్యక్షతన ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుగా శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీశ్రీ కవిత్వం అభ్యుదయ రచయితలకు ఆదర్శమని, యువ కవులకు దిక్సూచి అన్నారు. సామాజిక చైతన్యం కలిగించే సాహిత్యం, శ్రమ జీవుల స్వేదాన్ని వివరించే ప్రయత్నం చేశారన్నారు. శ్రీశ్రీ ఒక సాహిత్య చైతన్య గీతిక అన్నారు. కార్మిక, కర్షక వర్గాలను వెన్ను తట్టి మేలుకో అని విప్లవ మార్గాన్ని, ఉద్యమ మార్గాన్ని పట్టించిన కవిత్వము అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, హమీద్, రహంతుల్లా, రంగ నాయకులు, నబీ, స్ఫూర్తి, విజయభారతి, భారతి, ధనలక్ష్మి, రేష్మ, కళావతి, శ్రీవిద్య, రమాదేవి, సుశీల, సరోజ పాల్గొన్నారు.

## ఈ పాఠశాలలకు గుర్తింపు రద్దు... విద్యార్థులు ఆ పాఠశాలలో చేరవద్దు

**- వేసవి సెలవుల్లో ఏ పాఠశాలలు నడపకూడదు**

**నంద్యాల విద్య, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** నంద్యాల మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలలు వేసవి సెలవుల్లో ఏ పాఠశాలను కూడా తెరవకూడదని నంద్యాల మండల విద్యాశాఖాధికారి ఎస్.బ్రహ్మం తెలిపారు. ఆదివారం మాట్లాడుతూ పట్టణంలోని 2022-23 ఏప్రిల్ నెలకు సంజీవనగర్‌లోని శ్రీ లక్ష్మీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 1నుండి 5తరగతులు, చాంద్‌బాడాలోని యూనివర్సల్ ప్రాథమిక పాఠశాల 1నుండి 7వతరగతి వరక ఉన్న పాఠశాలలు ఏప్రిల్ నెలలో గుర్తింపు పూర్తయిందని ఈరెండు పాఠశాలలు రెన్యూవల్ చేయించుకోనందున ఆ పాఠశాలలకు గుర్తింపు రద్దు చేయడం జరిగిందని తెలిపారు. తల్లిదండ్రులు ఆ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించవద్దని ఒకవేళ్ల మీరు మీ పిల్లలను చేర్పించినా మీరే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని మా విద్యాశాకు ఎలాంటి సంబంధంలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులను మే 1నుండి జూన్ 11వ తేది వరకు ప్రకటించడమైందని ఆసెలవు రోజుల్లో ప్రైవేటు పాఠశాలలు అడ్మిషన్లు చేపట్టకూడదని తెలిపారు. నాడు-నేడు రెండవ విడత ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి సెలవుల్లో ఐదు రకాల పనులు 1)టాయిలెట్‌లో రన్నింగ్ వాటర్ 2)వంటగది నిర్మాణం 3) తాగునీరు 4) విద్యుద్దీకరణ పనులు 5) మేజర్, మైనర్ పనులు 30రోజుల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఫోటో తీసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అందరూ ప్రధానోపాధ్యాయులు అందుబాటులో ఉండి నాడు-నేడు పనులు 30రోజుల్లో పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో సీఆర్పీలు నాగపుల్లయ్య, దానమయ్య, తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్సార్‌సిపి వింగ్ జిల్లా కార్యదర్శిగా తుగ్గలి మోహన్‌రెడ్డి

**తుగ్గలి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** వైఎస్సార్‌సిపి జిల్లా కార్యదర్శిగా పత్తికొండ మాజీ శాసనసభ్యులు తమ్మారెడ్డి మనవడు తుగ్గలి మోహన్‌రెడ్డిని ఎంపిక చేస్తూ ఆదివారం వైసిపి నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం సచివాలయ కన్వీనర్‌గా ఉన్న తుగ్గలి మోహన్‌రెడ్డి పత్తికొండ తాలుక యువజన సంఘం నాయకులుగా పనిచేస్తున్నారు. అయితే వైసిపి అధిష్టానం గుర్తించి తుగ్గలి మోహన్‌రెడ్డిని వైసిపి జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా తుగ్గలి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ ఎంపిక పట్ల వైసిపి మండల కమిటీ అధ్యక్షులు నగేష్, సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్‌టిఐకు స్పందించని అధికారులు..!

**- సమాచార హక్కు చట్టాన్ని నీరుగారుస్తున్నారు - సమాచారం అడిగితే బెదిరింపులు..**

**ఆదోని రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** సమాచార హక్కు చట్టం(ఆర్‌టిఐ)2005లో కేంద్రప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చింది. ఈ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయంలో వివిధ పనులకు సంబంధించి విధులకు సంబంధించి తదితర విషయాల గురించి సామాన్య పౌరులు తెలుసుకునేందుకు మరియు సమాచారం ఇవ్వటంలో ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారితనం, పారదర్శకతను కూడిన సమాచార హక్కు చట్టం ద్వారా అర్జీదారుడు అడిగిన వివరాలను 30లేక 35రోజుల్లో సామాన్య ప్రజలకు వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. అయినా కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ అడిగిన వివరాలు తెలియపరచకుండ వివరాలు లేవంటూ కాలక్షేపం చేస్తున్నారని ఆర్‌టిఐ ఫిర్యాదుదారులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని సాంబగల్లు గ్రామానికి చెందిన సూరిపోగుల సుధాకర్ ఫోరం ఫర్ ఆర్‌టిఐ సభ్యుడు ఆదోని తహశీల్దార్ కార్యాలయంలో గత రెండు సంవత్సరాల నుంచి సంబంధించిన రికార్డులు అడంగల్, ఆర్‌ఓఆర్, ఇంటి పట్టాల నకలుకు సంబంధించిన వాటిని అడిగితే సంబంధిత శాఖ నుంచి ఎలాంటి సమాధానం లేదంటూ వినియోగదారుడు ఆరోపిస్తున్నాడు. ఆర్‌టిఐ వినియోగదారుడు కూడా వినియోగదారుని చట్టం పరిధిలోనికి వస్తారని సంబంధిత శాఖ అధికారులకు తెలిసి కూడా సమాచారం ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారు. ఈ విధంగా చేయటం వల్ల సమాచార హక్కు చట్టాన్ని నీరుగారుస్తున్నారని సామాన్య ప్రజలు వాపోతున్నారు. సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చిన సంవత్సరం కంటే ముందు గల రికార్డులను కూడా టెక్నాలజీ పరంగా సేకరించి భద్రపరిచి సామాన్యులకు అందించాలనే నిబంధనలు ఉన్నా కూడా ఇవేం పట్టనట్లు రికార్డులు లేవంటూ సమాధానం ఇచ్చి కొన్ని శాఖల అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. సకాలంలో ఆర్‌టిఐ అర్జీదారులకు సమాచారం అందించి ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారితనం, పారిదర్శకతను పెంపొందించే విధంగా కృషి చేయాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు. కొన్ని శాఖలలో అధికారులు ఆర్‌టిఐ అడిగితే ఆకతాయి రౌడీలతో బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధికారి ఉన్నత స్థాయిలో ఉండడంతో తనకున్న పలుకుబడితో సమాచారం అడిగిన వ్యక్తిని బెదిరించినట్లు ఆరోపణ. ఆ వ్యక్తి విద్యార్థి కావడంతో నాకెందుకులే అనుకున్నట్లు సమాచారం.

**సమాచార హక్కు చట్టాన్ని నీరుగారుస్తున్నారు : సూరిపోగుల సుధాకర్**

ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని 2005లో అమలుల్లోకి తెచ్చింది. ప్రభుత్వ కార్యాలయంలో జరిగే ఏ పనులైనా ఏ సమాచారం అడిగినా అడిగిన వారికి ఈ చట్టం ప్రకారం నకలు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ కొన్ని శాఖలలో సమాధానం ఇవ్వకుండ చట్టాన్ని నీరుగారుస్తున్నారు. ఈ విధంగా చేయడం వల్ల అపీల్‌కు పోవాల్సి వస్తుందని ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సి ఉందని ఈ శాఖకు సంబంధించిన అధికారులు అలాంటి అధికారులపై చర్యలు తీసుకుంటే బాగుంటుందని నా అభిప్రాయం.

## ప్రభుత్వ పాఠశాలలు జూన్ 12వతేది పునఃప్రారంభం

**పగిడ్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలు ఆదివారం వరకు కొనసాగాయి. సోమవారం నుండి విద్యార్థులకు వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించారు. దీంతో విద్యార్థులు సంతోషంతో తమ ఇద్లకు పరుగులు తీశారు. జూన్ 12వ తేదీ ప్రభుత్వ పాఠశాలలు పునఃం ప్రారంభము అవుతున్నట్లు పగిడ్యాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుజన తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ, పగిడ్యాల కస్తూర్బాపాఠశాల ప్రిన్సిపాల్ జరీనాబేగం, అదేవిధంగా పగిడ్యాల, నెహ్రూనగర్, ముచ్చుమర్రి, ప్రాతకోట జెడ్పీపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## వైభవంగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్30, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా కన్యకాపరమేశ్వరి వేడుకలు

**హొళగుంద, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో కన్యకా పరమేశ్వరి వాసవి మాత జయంతి వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయని ఆర్యవైశ్య ప్రెసిడెంట్ క్రిష్ణమూర్తిశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఉత్సవాలు హొళగుందలో ఘనంగా జరుపుకున్నారన్నారు. బళ్లారి రస్తాలో ఉన్న అయ్యప్ప స్వామి గుడి నుండి స్థానిక బస్టాండ్ దగ్గరున్న ఊరు బావి వద్ద ఆర్యవైశ్య పెద్దలు, ఆడపడుచులు, పిల్లలు కలిసి గంగిపూజ చేశారన్నారు. వేదపండితులతో కుంకుమార్చన, వాసవి మాత చరిత్రను భక్తులకు చదివి వినిపించారన్నారు. శ్రీ వాసవిమాత ఖడ్గాలు చదివి ఆర్యవైశ్యులకు వినిపించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆర్యవైశ్యులు అధికంగా తరలివచ్చి కన్యకా పరమేశ్వరి ఉత్సవాల్లో పాల్గొన్నారన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్యవైశ్యులు అధికంగా పాల్గొన్నారు.

## ఆధునిక సాహిత్యానికి యుగకర్తగా శ్రీశ్రీ

**- శ్రీశ్రీ ఆశయాలు యువతకు మార్గదర్శకం**

**నంద్యాల విద్య, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** జనజీవన పద ప్రయోగంతో యువత చక్కని మార్గనిర్దేశం చేసిన మహా కవి శ్రీశ్రీ అని సాహితి స్రవంతి అధ్యక్షులు శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. ఆదివారం శ్రీశ్రీ జయంతి వేడుకలను పింగళి సూరన శాఖ గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. డా.నాగరాజు, గోపాల్, రామరాజు, హుస్సేన్‌రెడ్డి, రమణమూర్తి, మాబుబాషా, నరేంద్ర, మద్దిలేటి, అన్నెం శ్రీనివాసరెడ్డి, డా.నీలం వెంకటేశ్వర్లు, శేషఫణి, లలితా సరస్వతిలు ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశ్రీ ఆధునిక సాహిత్యానికి యుగకర్తగా నిలిచాడన్నారు. సాహిత్యం సమాజాన్ని ముందుకు నడిపించే దృక్పథంతో నేటి యువత ముందుకు సాగాలని పేర్కొన్నారు. సామాజిక స్పృహతో కూడిన రచనలు సమాజాన్ని చైతన్యపరుస్తాయని పేర్కొన్నారు. సరసం అధ్యక్షులు ముర్తుజా శ్రీశ్రీ ఆదర్శంతో వర్ధమాన కవులు యువతకు కర్తవ్య బోధన చేయాలన్నారు. అనంతరం శ్రీశ్రీ సాహిత్యం-సామాజిక చైతన్యం అనే అంశంపై చర్చా గోష్టి నిర్వహించారు. ఈచర్చా కార్యక్రమంలో సాహితి స్రవంతి కార్యదర్శి మాదాల శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి గోపాల్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ముందుగా శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీశ్రీ యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. నేటియువత శ్రీశ్రీ కవిత్వానికి ఐక్యత భావంతో మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని కవులు పేర్కొన్నారు. గ్రంథాలయ అధికారి శ్రీధర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# తమ గ్రామంలోనే 9,10 తరగతులు కొనసాగించాలి..



**ఆలూరు రూరల్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మూసానహళ్లి గ్రామంలోనే 9,10 తరగతులను కొనసాగించాలని సర్పంచ్ పార్వతి,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ తమ గ్రామం నందు గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు 3వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ప్రస్తుతం 2022-23విద్యాసంవత్సరంలో మొత్తం 128మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నార న్నారు. ప్రస్తుతం 8వ తరగతి నందు 20మంది విద్యార్థులు ఉన్నారని వీరు 9వ తరగతి చేరే విద్యార్థిని,విద్యార్థులు సమీపంలో గల జడ్‌పిహెచ్ఎస్ కమ్మరచేడు నందు లేదా ఏదైన ఇతర పాఠశాల నందు చేరుటకు దాదాపు 15కి.మీల దూరం వెళ్లాల్సి ఉంటుందన్నారు. రోజు నడక మార్గం లేదా ఇతర రవాణా మార్గం ద్వారా పాఠశాలకు పోయి రావాల్సి ఉంటుందన్నారు. దీంతో విద్యార్థినీలను పాఠశాలకు పంపేందుకు తల్లిదండ్రులు మొగ్గు చూపడం లేదని కావున విద్యార్థినీల ఇబ్బందులకు దృష్టిలో ఉంచుకుని తమ గ్రామంలోనే 9,10 తరగతులు ఏర్పాటు చేయాలని మంత్రి గుమ్మనూరు జయరాం,అధికారులను విద్యార్థినీల తల్లిదండ్రులు,ప్రజలు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో యువకుడు మృతి



**దేవనకొండ,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కరివేముల గ్రామానికి చెందిన వడ్డే చిన్న ఈరన్న(25) అనే యువకుడు అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. రెండ్రోజుల క్రితం అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా కోలుకోలేక చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు,జడ్‌పిటిసి కిట్టు,వైసిపి నాయకులు ఎల్కే శ్రీనివాసులు అనారోగ్యంతో మృతిచెందిన వడ్డే చిన్న ఈరన్న భౌతికకాయానికి పూలమాల వేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆ యువకుడి కుటుంబానికి గుమ్మనూరు శ్రీనివాసులు రూ.10వేలు అందచేశారు.

## గార్గేయపురంలో మన్‌కి బాత్ 100 ఎపిసోడ్



**కర్నూలు రూరల్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** కర్నూలు మండలంలోని గార్గేయపురం గ్రామంలో ప్రధాని మోడీ నిర్వహిస్తున్న మన్‌కి బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌సి మోర్చ మండల అధ్యక్షుడు బాలచంద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు పోలంకి రామస్వామి ముఖ్యఅతిథిగా హాజరై పర్యవేక్షించారు. కార్యక్రమానికి బిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరిరెడ్డి,జిల్లా మైనార్టీ మోర్చ అధ్యక్షులు హాల్విన్ బాబు,కోడుమూరు నియోజకవర్గ కన్వీనర్ సద్దల మధు కిషోర్,సంచార జాతుల రాష్ట్ర కార్యదర్శి అరబోకుల చంద్రశేఖర్‌లు హాజరయ్యారు. మన్‌కి బాత్ కార్యక్రమం యొక్క విశిష్టతను వారు వివరించారు. దేశంలో అనేక ప్రాంతాలు యొక్క విశిష్టతలను వారు మన్‌కి బాత్ ద్వారా ప్రజలకు తెలియజేస్తూ అనేక విషయాలను ప్రజలకు తెలిసే విధంగా వారి మన్‌కి బాత్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ మోర్చ ఉపాధ్యక్షుడు మౌలాలి,కార్యదర్శి ప్రేమానంద్,యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు శివనాయుడు,ఓబిసి మోర్చ జిల్లా కోశాధికారి మహేంద్ర,గ్రామ పెద్దలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసుల వలయంలో ప్రార్థన మందిరం

– అన్యాయమన్న సంఘ పెద్ద పారా సంజప్ప




**మద్దికెర,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో ఎస్‌సి కాలనీ నందు ఉన్న క్రిస్టియన్ బ్రదరాన్ ప్రార్థన మందిరం పోలీసుల వలయంలోకి వెళ్లింది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ మందిరంపై అదే కాలనీకి చెందిన క్రిస్టియన్ మతస్తుల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుంది. ఇరువురు కోర్టును సంప్రదించగా స్టేటస్కో ఆర్డర్ ఇవ్వడం జరిగింది. అయితే అప్పటి నుండి ఇరువర్గాల వారు వారి మందిరంలో చెరో సమయం కేటాయించుకుని ప్రార్థన చేసుకుని వెళ్లేవారు. గత కొన్ని నెలల నుండి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇరువర్గాల వారి వాదోపవాదనలు,ఇరువురి దగ్గర ఉన్నటువంటి పత్రాలు కూడా నిజనిర్ధారణకై విచారణ చేయడం జరిగింది. అయితే కలెక్టర్ ఆదేశానుసారం ఆర్‌సి నెం.164/2005 తేదీ 4.5.2005 ఇది సక్రమంగా లేదు కావున పట్టా సర్టిఫికేట్ సక్రమంగా లేకపోవడంపై చర్యలు తీసుకోవాలని పత్తికొండ మండల రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించారని చర్చి సంఘ పెద్ద పారా సంజప్ప తెలిపారు. అయితే మా మతస్తులు చర్చిలోకి పోకుండ పోలీసులు వెనక్కి పంపించడం జరిగిందని దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. మా దేవుని మందిరంలోకి వెళుతుంటే పోలీసులు అడ్డుకోవడం తీవ్ర అన్యాయమని అన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం



**మంత్రాలయం,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న పరిమళ పెట్రోలియం వద్ద అక్రమంగా ఓ వ్యక్తి కర్ణాటక మద్యం తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు ఆదివారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు ఆదోని మండలం,కుప్పగల్ గ్రామానికి చెందిన బోయ వీరేష్ అనేవ్యక్తి స్కూటర్‌పై మద్యం తరలిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు పట్టుకున్నట్లు వెల్లడించారు.ఈ వ్యక్తివద్ద నుండి 44ఒరిజినల్ ఛాయిస్ టెట్రా పాకెట్లను వట్టుకున్నామన్నారు. స్కూటర్‌ను సీజ్‌చేసి,వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు స్పష్టం చేశారు.వీరివెంట సిబ్బంది వీరేష్, వీరాంజినేయులు తదితరులు ఉన్నారు.

## 2న గువ్వలకుంట్లకు ఎమ్మెల్యే రాక

**కొత్తపల్లి,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గువ్వలకుంట్లకు మే 2వ తేదీన నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ వస్తున్నట్లుగా ఎం.పి.డి.ఓ.మేరీ తెలిపారు. గ్రామంలో సచివాలయ పరిధిలో జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని కావున సచివాలయ సిబ్బంది మరియు వాలెంటీర్లు, అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని ఆమె తెలిపారు,

## ఇంటర్మీడియెట్ అను ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రత్యేక క్లాసులు

: హాస్టల్‌వసతి కల్పించాలనీ విద్యార్థుల తల్లిదండ్రులు వినతి



**పగిడ్యాల, ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** ఇంటర్మీడియెట్ అను ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు 1వతేదీ నుండి 17వతేదీవరకు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. అయితే సుదూర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు ప్రత్యేక క్లాసులకు హాజరుకావాలంటే హాస్టల్ వసతిలేకుంటే ఇబ్బందికి గురికావలసి వస్తుంది. కావున హాస్టల్‌వసతి కల్పించాలనీ విద్యార్థినీ తల్లిదండ్రులు జిల్లా అధికారులను కోరుతున్నారు. పగిడ్యాల అదర్శపాఠశాలలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం పరీక్షలలో 18మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం పరీక్షలలో 17మంది విద్యార్థులు అను ఉత్తీర్ణులయ్యారు. కర్నూలు, కంబాలపాడు, చాపిరేవుల, చాబోలు మొదలగు సుదూరప్రాంతాలకు చెందిన విద్యార్థినీలు హాస్టల్ వసతిగృహంలో వుంటూ అదర్శపాఠశాలలో చదువుకోవడం జరిగింది. వీరిలో మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియెట్ అను ఉత్తీర్ణులు కావడం జరిగింది. వీరికి ప్రత్యేక క్లాసులు ఏర్పాటు చేస్తున్నారు. అయితే ముఖ్యంగా విద్యార్థినీలకు హాస్టల్ వసతి లేకుంటే ఇంటినుంచివచ్చి క్లాసులకు హాజరై ఇంటికి వెళ్లి తిరిగిరావాలంటే అర్థిక ఇబ్బందులతోపాటు సుదూర ప్రాంతాల నుండి రావాలంటే ఇబ్బందులకు గురికావలసి వస్తుంది కావున హాస్టల్ వసతి కల్పించాలనీ జిల్లా అధికారులను విద్యార్థినీ తల్లిదండ్రులు, విద్యార్థిసంఘాల నాయకులు కోరుతున్నారు. అను ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు రోజుకు రెండు సబ్జెక్టుల చొప్పున ప్రత్యేక క్లాసులు నిర్వహించడం జరుగుతుందనీ ప్రిన్సిపాల్ సుజన తెలిపారు. విద్యార్థినీలకు హాస్టల్ వసతి కల్పించాలనీ కూడా అధికారులను కోరడం జరిగిందనీ తెలిపారు.

## ఈరన్నస్వామివారి రాజగోపురం నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**కౌతాళం, ఏప్రిల్30, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయ రాజగోపురం నిర్మాణం కోసం ఆదివారం కర్నూలుకు చెందిన భక్తులు నరసింహ ప్రసాద్ తల్లం అండ్ కవిత దంపతులు రూ.లక్ష విరాళంగా అందజేశారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు స్వామివారి దర్శనం కల్పించి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించి, బాండు పేపర్‌ను అందించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ స్వామివారి ఆలయ అభివృద్ధికి ముమ్ముందు కూడా అందజేస్తామన్నారు. స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది జి.మల్లికార్జున, సి.ఆంజనేయులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు కలయిక



**మద్దికెర,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** మద్దికెరలోని కెవిఆర్ జడ్‌పిహెచ్ హైస్కూల్ నందు 2000లో పదో తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థిని,విద్యార్థులు ఆదివారం కలుసుకోవడం జరిగింది. అనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నేటి స్థితిగతులను తెలియజేస్తూ వారి మిత్రులతో పంచుకుంటూ సంతోషంగా గడిపారు. అలాగే ఆనాటి గురువులను ఈ కార్యక్రమానికి పిలిచి వారిని గౌరవించడం జరిగింది.

## తెర్నేకల్‌లో ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్



**దేవనకొండ,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో నూతన మందిరం ఎబియం చర్చి ప్రారంభోత్సవం సందర్భంగా రాజేంద్రప్రసాద్ మరియు మణు దంపతుల (అమెరికా) ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రప్రసాద్ కుమారుడు జె క్రాంతికుమార్ హాజరై క్రికెట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ తెర్నేకల్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి మా నాన్న రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌లు నిర్వహించామని అలాగే తెర్నేకల్ గ్రామ అభివృద్ధికి కూడా మా సహాయ, సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబియం చర్చి పాస్టర్ సాధక్,మోరిస్,గ్రామ సర్పంచ్ సోదరుడు మధుసూదన్ రావు,కండక్టర్ ప్రసాద్,నాగరాజు,సంఘ పెద్దలు,ఎబియం యూత్,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బ్రహ్మయ్య ఆరాధన

**మద్దికెర,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో కసాపురం రోడ్డు నందు వెలసిన శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 330వ ఆరాధన మహోత్సవం పురస్కరించుకుని మహా గణపతి పూజ స్వామి వారికి స్వరాభిషేకాలు,అలంకరణ,అర్చన,మహామంగళారతి నిర్వహించారు. తదనంతరం అన్నదానం చేయడం జరిగింది. సాయంత్రం పురవీధుల గుండా స్వామి వారి చిత్రపటంతో ఊరేగింపు జరిగింది. రాత్రి భజన బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య కమిటీ సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఓ.ఆర్.ఓ.పి-2పై ఎం.పి.పోచా బ్రహ్మానందరెడ్డికి.. మాజీ సైనికులు వినతి పత్రం



**నందికొట్కూరు,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** ఓ.ఆర్.ఓ.పి.(వన్ రాంక్ వన్ పెన్సన్-2) లోని సమ్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళాలని కోరుతు జిల్లాలోని మాజీ సైనికులు నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డికి వినతి పత్రాన్ని మరియు ప్రెసిడెంట్, డిఫెన్స్ మినిస్టర్, ప్రధాన మంత్రికి సంభంధించిన మూడు కాపీలను అందజేశారు. ఆదివారం ఉదయం జాతీయ స్థాయిలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద 70 రోజులుగా మాజీ సైనికులు శాంతి యుతంగా చేస్తున్న ధర్నాకు మద్దతుగా మాజీ సైనికులు ఎం.పి.కి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా నేషనల్ జనరల్ సెక్రటరి ఎన్.శ్రీనువాసులు, నంద్యాల అసోసియేషన్ జనరల్ సెక్రటరి సబ్ మేజర్ రంగనాయకులు మాట్లాడుతు మిలిటరీ సర్వీస్ పే, డిజేబిలిటి పెన్సన్ అనేది అన్ని ర్యాంకులకు ఒకేలా వుండాలి. సైనిక వితంతువులకు పెన్సన్ ఏడు సంవత్సరాల తరువాత నార్మల్ ఫ్యామిలీ పెన్సన్‌గా చేస్తున్నారు అని దాని వలన వీరనారీమణులకు అన్యాయం జరుగుతుందని అందువల్ల ఏడు సంవత్సరాల క్లాజ్‌ను తీసివేయాలని, వాలెంటీర్‌గా పదవి విరమణ తీసుకున్న వారికి కూడా ఓ.ఆర్.ఓ.పి.-2 స్థానం కల్పించాలని మరియు పేఅండ్ పెన్సన్ రివిజన్ కమిటీలో జేసిఓ మరియు ఓ.ఆర్.లను కూడా ఇన్వాల్వ్ చేయాలని వారు డిమాండ చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎం.పి.కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తానని అంతేకాక పార్లమెంట్‌లో ఈ అంశంపై మాట్లాడుతానని హామీ ఇచ్చినట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు ప్రభుదాస్, ఎస్.ఎం.బాష, దేవరాజ్, శివశంకర్‌రెడ్డి, నారాయణ, రామరాజు, నాగరాజు పి.శ్రీనువాసులు, ఓబయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మన్‌కిబాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న రాష్ట్రబిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శబరి



**పగిడ్యాల, ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం స్వగ్రామమైన ముచ్చుమర్రిలోని కళ్యాణ మండపంలో ఆదివారం తన స్వశక్తి కేంద్రాల ఓటర్లతో కలసి రాష్ట్ర బిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి 100వ మన్‌కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ భారదేశ అభివృద్ధి గురించి అన్నింటిని తన ఓటర్లకు వివరించి చెప్పారన్నారు. అలాగే ప్రజలతో పలకరించి వారి అరోగ్యపట్ల శ్రద్దతీసుకోవాలనీ తెలియజేశారన్నారు. ప్రధాన మంత్రి 100వ మన్‌కి బాత్ కార్యక్రమం మన గ్రామాలో ఏర్పాటు చేసి మీ అందరికీ చూపించడం తనకు ఎంతో సంతోషంగా వుందనీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు బిజెపి ఇన్‌చార్జ్ కొండేపోగు చిన్న సుంకన్న, బిజెపి మైనార్టీ మొర్చా జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ కరీంబాష, ముచ్చుమర్రి బిజెపి అధ్యక్షుడు తెలుగు దుబ్బన్న, బిజెపి వార్డు సభ్యురాలు సుమిత్ర, అర్అర్ రాజు, బైరెడ్డి అభిమానులు వందల సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## మేడే వేడుకలకు ముస్తాభవుతున్న పత్తికొండ



**పత్తికొండ,ఏప్రిల్30,ప్రభాతవార్త:** కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నిర్వహించే మేడే వేడుకులకు పత్తికొండ పట్టణం ముస్తాభవుతుంది.స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుంచి నాలుగు స్తంభాల వరకు ఎర్రతోరణాలతో ముస్తాబు చేస్తూ ప్రపంచ కార్మికులు ఏకం కండంటూ కార్మిక నాయకులకు ఏఐటీయుసీ అధ్యక్ష,కార్యదర్శులు కార్మికులకు పిలుపునిచ్చారు.కార్మికులు,కర్షకులు,ప్రజా సంఘాల నాయకులతో కలిసి స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుండి నాలుగు స్తంభాల వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా పత్తికొండలో ఎర్రతోరణాలతో కార్మిక నాయకులు ముస్తాబు చేస్తున్నారు.కార్మికుల దినోత్సవానికి కార్మికులందరూ కదిలిరావాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

## మన్ కీ బాత్ 100 ఏపి సోడ్లు పూర్తి



**నంద్యాల,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రజలతో నేరుగా మాట్లాడేందుకు ప్రారంభించిన మన్ కీ బాత్ ఆదివారం నాటికి 100 ఎపి సోడ్లు పూర్తి చేసుకుందని నంద్యాల జిల్లా భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు చైతన్యకుమార్ తెలిపారు. అనంతరం పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ మండలంలో 100వ ఏపి సోడ్‌ను 100 మంది యువతతో వీక్షించడం జరిగిందని తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఒక సంరక్షణ పాత్రలో కుటుంబ పెద్ద ఒకరు మీకు మెరుగైన ఉజ్వల భవిషత్తు దిశగా నిర్దేశం చేస్తున్నారని యువకులకు ఆయన వివరించారు.

# 'తెదేపాలో చేరిన పెట్నికోట వైసీపీ కార్యకర్తలు'

- జడ్పీచైర్మేన్ సొంత పంచాయతీలో వైసీపీకి ఎదురు దెబ్బ
- ఎర్రబోతుల బంధువులు చేరడం సంతోషంగా వుందన్న మాజీ ఎమ్మెల్యే
- వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేసిన బీసీ



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** మండలంలోని పెట్నికోట గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు ఆదివారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కొలిమిగుండ్లలోని టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు, పెట్నికోట హుశేనిరెడ్డి సమక్షంలో బీసీ వారికి పార్టీ కండువాలు వేసి, తెదేపా పార్టీలోకి ఆహ్వానించారు. పెట్నికోట గ్రామానికి చెందిన యాతం సత్యనారాయణరెడ్డి, నాగార్జునరెడ్డి తదితరులు జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల కుటుంబానికి సమీప బంధువులు కావడంతో, మాజీ ఎమ్మెల్యే బీసీ ఈ విషయాన్ని నొక్కి మరీ చెప్పడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. యాతం సత్యనారాయణరెడ్డి, నాగార్జునరెడ్డి, ఆదినారాయణరెడ్డి, పెట్నికోట ప్రస్థుత సర్పంచ్ కుమారుడు హాజీవలి, శివయ్య, పెద్ద ఓబన్న, రామచంద్రయ్య, రమేష్‌బాబు, సూర్యనారాయణ తదితర పెట్నికోట గ్రామానికి చెంద్ఇన 33కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ప్రకటించారు. వైసీపీ నాయకుల విధానాలు నచ్చకే టిడిపి తీర్థం పుచ్చుకున్నట్లు వారు పెర్కొన్నారు. కాగా త్వరలోనే మండలంలో మరిన్ని వలసలు వుంటాయని ఈ సందర్భంగా బీసీ జనార్ధనరెడ్డి పెర్కొన్నారు.

### వచ్చేది టిడిపి ప్రభుత్వమే: మాజీ ఎమ్మెల్యే

రాష్ట్రంలో రాబోయో ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలంలో ప్రజలకు ప్రధాన జీవనాధారమైన నాపరాతి గనులపై అనేక నిభంధనలు తీసుకవచ్చి, పరిశ్రమలు మూతపడే పరిస్థితికి తీసుకవచ్చారని విమర్శించారు. వైసీపీ హాయాంలో రైతులకు గిట్టు బాటు ధరలు లేవని, కార్మికులకు పనులు లేవని, కరెంటు, బస్సు ఇలా అన్నిరకాల చార్జీలు పెంచారని, నిత్యావసర ధరలు పెరిగాయని బీసీ విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం పతనం మొదలైందని, అందుకే చంద్రబాబు సభలకు, నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజల్లో విశేష స్ప ందన లభిస్తోందని బీసీ అన్నారు. ముఖ్యమంత్రి జగన్ తల్లికి, చెల్లికే న్యాయం చేయలేదని, ఇక రాష్ట్ర ప్రజలకు ఎమి చేస్తాడంటూ మండి పడ్డారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వరరెడ్డి, విఆర్ లక్ష్మిరెడ్డి, అంబటి జయలక్ష్మీరెడ్డి, కామిని బాస్కరరెడ్డి, క్రిష్ణరంగారెడ్డి, నంద్యాల ప్రసాదు, ఇటిక్యాల శివారెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధికారంలోకి రాగానే
# అన్నిసమస్యలు పరిష్కరిస్తాం..

**ఎమ్మిగనూరు క్రైం, ఏ ప్రిల్ 30 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు యువగళం పాదయాత్ర అనంత పద్మనాభ స్వామి దేవాలయం నుంచి పాదయాత్ర ప్రారంభమైయింది. దీంతో పాదయాత్రక ఉ జనం పోటెత్తారు. మండుటెండలో బారులు తీరారు. మిద్దెలు, మేడలు ఎికి లోకేష్‌కు జేజేలు పలికారు. అశేష జనం, పార్టీ కార్యకర్తలు, నాయకులు వెంటవచ్చారు. అడుగడునా వివిధ వర్గాల ప్రజలు ఆయనకు సమస్యలకు ఏకరువు పెట్టారు. అధికారం చేపట్టాక అండగా నిలవాలని వినతి పత్రాలు సమరించారు. చేనేత కార్మికులు, రైతులు, ముస్లీం మైనార్టీలు, దళితులు ఇలా పలు సంఘాల వారు లోకేష్‌ను కలిశారు. వారి సమస్యలను సావదానంగా విన్న యువనేత టిడిపి అధికారంలోకి రాగానే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## ఘనంగా వాసవీమాత జయంతి



**బేతంచెర్ల,ఏప్రిల్30,ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవీమాత జయంతి ఉత్సవాలను శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయం నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య ప్రముఖులు గుండా గోపాల్,బచ్చు సు బ్రహ్మణ్యం, వాసవీక్లబ్ అధ్యక్షులు సూర్యభల్లానిల అధ్యక్షతన అమ్మ వారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని మహిళలు 108 కలశాలతో జలాన్ని తీసుకువచ్చి అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. అలాగే జయంతి వేడుకల్లో పలువురు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాదాచారులకు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. సాయంకాలం అమ్మవారికి మంగళవాయిద్యాల మధ్య, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు, ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వార్తకు స్పందన

- దరఖాస్తులపై ఎలాంటి అపోహలు వద్దు..
- పొరపాటులు సరిచేసి దరఖాస్తు తీసుకుంటాం
- ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కృష్ణవేణి

**మద్దికెర,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** మండలంలో మిషన్ వాత్సల్య దరఖాస్తులు తిరస్కరణ అనే శీర్షిక ఈ నెల 27వ తేదీన వార్త దినపత్రికలో ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. ఈ విషయం తెలుసుకున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కృష్ణవేణి ఆదివారం వివరణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు రూ.4వేలు ఇచ్చేందుకు ప్రభుత్వాలు ముందుకొచ్చి దరఖాస్తు స్వీకరిస్తున్నామన్నారు. కుల,ఆదాయ ధృవీకరణ పత్రాల్లో కొన్ని పొరపాటులు ఉండడం వల్ల వాటిని సరి చేసుకుని రమ్మని లబ్దిదారులకు తెలిపి తిరిగి అదే దరఖాస్తును మరలా తీసుకోవడం జరుగుతుందన్నారు. దరఖాస్తులపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ప్రతిఒక్క దరఖాస్తును సరిచేసి అంగీకరించడం జరుగుతుందన్నారు. త్వరలో కమిటీ నిర్ణయం మేరకు ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని ఎలాంటి రాజకీయ సిఫారసులు ఉండవని అర్హులైన ప్రతిఒక్కరికి ఈ పథకం వర్తిస్తుందని ఆమె తెలిపారు.

## నేడు వినూత్న రీతిలో స్పందన కార్యక్రమం



**నంద్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్తః** ప్రజలనుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం నంద్యాల పట్టణంలోని వైఎస్సార్ సెంటనరీహాలులో వినూత్నరీతిలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలానీ సమూన్ ఆదివారం తెలిపారు. వినూత్నరీతిలో అంటే కొత్త పద్ధతిలో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏ విభాగానికి సంబంధించి అధికంగా స్పందనఫిర్యాదులు వస్తున్నాయో ఆయా విభాగాలకు సంబంధించిన అధికారులు ప్రత్యేకంగా టేబుళ్లను ఏర్పాటుచేసుకుని సంబంధిత అర్జీదారుని సమస్యను క్షుణ్ణంగా అర్థం చేసుకుని అధికారులు, సిబ్బంది నేరుగా జిల్లా కలెక్టర్ దగ్గరికి తీసుకెళ్లి ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందే స్థాయిలో సమస్యను పరిష్కరించేందుకు ప్రయోగాత్మకంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.సమయం వృదా కాకుండా ఫిర్యాదుదారుని సమస్యను పూర్తిగా విని సత్వర పరిష్కారం అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. స్పందన కార్యక్రమానికి 9.30గంటలకల్లా అధికారులు హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతోపాటు మండల, నియోజకవర్గ, డివిజను స్థాయిలో కూడా యధాతథంగా స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యుత్ షాక్ తో.. వ్యక్తి మృతి





**హాలహర్వి,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో వ్యక్తి మృతిచెందిన సంఘటన హాలహర్వి మండలం కామినెహాల్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కామినెహాల్ గ్రామానికి చెందిన చైతన్య(32)అనే వ్యక్తి ఆదివారం తెల్లవారు జామున విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాడు. ఈదురు గాలలు,వర్షాలకు ఇంటి ఆవరణంలో తెగిపోయిన విద్యుత్ వైర్‌ను చైతన్య తాకాడు వెంటనే విద్యుత్ షాక్‌కు గురై స్పృహ కోల్పోయి కింద పడిపోయాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యలో చైతన్య మృతిచెందాడు. చైతన్య మృతి పట్ల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. విషయం తెలుసుకున్న హాలహర్వి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విద్యుత్ ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. మృతుడికి భార్య తేజస్విని,ఇద్దరు పిల్లలు వున్నారు. కుటుంబానికి పెద్దదిక్కు అయిన చైతన్య చనిపోవడంతో భార్య, పిల్లలు బోరున విలపించారు.

## మాలమల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**హొళగుంద,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మధ్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు జయమల్లప్ప స్వామి, మల్లికార్జున స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన,మహామంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. బళ్లారికి చెందిన మహిళా భక్తురాలు ప్రతి మెట్టుకు బండారు,కుంకుమ అంటిస్తూ గిరిపైకి మోకాళ్లపై ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.





# యువమోర్చ ఆద్వర్యంలో మన్‌కి బాత్ 100వ ఎపిసోడ్

**ఆదోని,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** భారతీయ జనతా యువమోర్చ ఆద్వర్యంలో మన్‌కి బాత్ 100వ ఎపిసోడ్ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు కేతినేని సురేంద్రమోహన్,ఆదోని అసెంబ్లీ ఇంచార్ జ,మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్‌ల సూచనల మేరకు ఆదివారం పట్టణంలో స్థానిక జిమ్ సర్కిల్ వద్ద ఓ హాల్ నందు మన్‌కి బాత్ కార్యక్రమం 100వ ఎపిసోడ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ ఆచారి పాల్గొని మన్‌కి బాత్ కార్యక్రమం యొక్క విశిష్టతను వివరించారు. దేశంలో అనేక ప్రాంతాలు యొక్క విశిష్టతలను వారు మన్‌కి బాత్ ద్వారా ప్రజలకు తెలియజేస్తూ అనేక విషయాలను ప్రజలకు తెలిసే విధంగా వారి మన్‌కి బాత్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు,యువత,రైతులు గురించి అనేక అంశాలతో కొత్తకొత్త విధానాలను వారికి తెలియజేస్తూ మన్‌కి బాత్ 100వ ఎపిసోడ్‌లో అనేక అంశాలను వారు ప్రస్తావించారని తెలిపారు. వందో ఎపిసోడ్ మన్‌కి బాత్ కార్యక్రమం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని



దేశవ్యాప్తంగా అత్యధికంగా ఈ కార్యక్రమం ప్రజలు వీక్షించారని ప్రజల కోసమే నరేంద్రమోడీ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఎంతో ఆసక్తి రేపిందని ప్రజలలోకి ఈ కార్యక్రమం పోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోహన్,బీజవరం నాయకులు వెంకటేష్,పవన్ నారాయణ, బలరాం ,శివ,కిషోర్,లక్ష్మణ్, గుండప్ప,వెంకటరాముడు, శ్రీనివాస్, వీరేష్,మరికొందరు సభ్యులతో నిర్వహించారు.

## గోనెగండ్లలో ఘనంగా.. వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

**గోనెగండ్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్ల లో ఆదివారం వీరబ్రహేంద్రస్వామి 330వ ఆరాధనోత్సవం ఘనంగా భక్తులు నిర్వహించారు. సహస్రనామా పుష్పార్చన, మహానైవేద్యం, పంచామృతాభిషేకం, కుంమ అర్చన, మహమంగళహరతి పూజలు నిర్వహించారు. అనంతరం గోవిందమాంభ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణోత్సoం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో విశ్వబ్రహ్మనులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీమాత జయంతి వేడుకలు



**ఆదోనిలీగల్, ఏప్రిల్30, ప్రభాతవార్త ;** స్థానిక శ్రీ నగరేశ్వరస్వామి ఆలయంలో వెలిసిన శ్రీ వాసవీమాత జయంతి వేడుకలను ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి వేకువజామున 108 కలశాలతో పాలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అమ్మవారికి బంగారు తోరణం, ఆభరణాలతో అలంకరించారు. అలాగే ఆర్యవైశ్య మహిళామండలి ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయంలో సహస్ర నామ ఉంకుమార్చన చేశారు. అంతేగాకుండా పురవీధుల్లో 108 కలశాలతో ఊరేగించి అమ్మవారికి 108 కలశాల్లో తెచ్చిన పాలతో అభిషేకం చేశారు. అదేవిధంగా పురవీధుల్లో అమ్మవారి ఉత్సవవిగ్రహంతో పల్లకి ఉత్సవాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ప్రకాష్, కార్యదర్శి వేణుగోపాల్, ట్రెజరర్‌లు సుబ్రహ్మణ్యం, టి.జి.రాంప్రసాద్, మహిళా మండలి సంఘం అధ్యక్షురాలు సరస్వతి, కార్యదర్శి త్రివేణి, ట్రెజరర్స్ పుష్పలత, సభ్యులు పాల్గొన్నారు.



## కుంభాభిషేక ఏర్పాట్ల పరిశీలన..

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్30,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో మే25 వ తేది నుండి 30 వతేది వరకు మహకుంభాభిషేక మహోత్సవం జరుగనున్న నేఫధ్యాంలో ఏర్పాట్లపై ఈఓ సుదనకుంట లవన్న ఇంజనీరింగ్ అదికారులతో కలసి శిఖరేశ్వరం, ఫాలధార, పంచదార, హఠకేశ్వరలయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్బంగా ఈఓ మాట్లడుతూ పెయింటిగ్, మరమత్తు, ఎలక్ట్రికల్, తదితర పనులను వేగవంతంగా నిర్వహించాలని పేర్కన్నారు. అదే విధంగాపచ్చదనాన్ని పెంపోదించడంలో భాగంగా హఠకేశ్వరాలయ ప్రాంగణంలోమరిన్ని పూలమొక్కలను పెంచాలని ఉధ్యానవన విభాగాన్ని ఆదేశించారు. అన్ని ఆలయాల వద్ద కూడా కుంభాభిషేక నిర్వహణకు ఏర్పాటు చేయు పరంజాలు ధృడంగా ఉండేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో ఈఈ రామకృష్ణ, డిఈఈ ఎం.నరసింహరెడ్డి, శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్, పర్యవేక్షకులు అయ్యన్న, ఉధ్యానవన ఆధికారి లోకేష్ తదితరులు పాల్గోన్నారు.



# నాలుగేళ్లలో అభివృద్ధి శూన్యం

- స్థానిక ఎమ్మెల్యే నంద్యాలకు చేసిన అభివృద్ధి ఏమి లేదు...
- ఏపీ రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి



**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 30, ప్రభాతవార్తః** ఈ ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిపోయిందని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.చింతల మోహన్‌రావు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం రాజీవ్ గాంధీ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నంద్యాల కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి చింతలయ్య, పీసీసీ అధికార ప్రతినిధి ఊకొట్టు శ్రీనివాస్, కోశాధికారి బొగ్గులైను ప్రసాద్, ఆనందరావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నంద్యాల పట్టణాన్ని పీవీ.నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో జాతీయ రహదారితోపాటు రైల్వేస్టేషన్ నిర్మాణం, మీటర్ గేజ్ నుండి బ్రాడ్‌గేజ్ మార్పు జరిగాయన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏమాత్రం అభివృద్ధి చేయలేదని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి ఎందుకుప్రయత్నించలేదని ప్రశ్నించారు. బైపాస్ రోడ్డు, ఔటర్ రింగురోడ్లులు హామీలు ఇచ్చారు కాని అవి ఏమాత్రం ముందుకు సాగడం లేదన్నారు. మాట తప్పం.. మడమ తిప్పం అని చెప్పడం తప్పా హామీలు నెరవేర్చలేదని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో భారీవర్షం

- భక్తులకు ఆశ్రయం కల్పించిన పీఠాధిపతి



**మంత్రాలయం,ఏప్రిల్ 30.ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో శనివారం రాత్రి భారీవర్షం కురిసింది. శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ఆవరణం,కారిడార్‌లో అనేకమంది భక్తులు నిద్రిస్తున్న సమయంలో ఈ భారీవర్షం రావడంతో ఎక్కడ నిద్రించాలో భక్తు లకు తెలియలేదు. అదే సమయంలో శ్రీమఠంపీఠాధిపతి శ్రీ సుబు దేంద్ర తీర్థులు భారీవర్షం కురుస్తున్న విషయం తెలుసుకొని కారిడార్‌లో నిద్రిస్తున్న భక్తులకు ఆశ్రయం కల్పించాలని శ్రీమఠం సిబ్బందిని ఆదేశించారు.పీఠాధిపతి ఆదేశాల మేరకు భక్తులను అన్నపూర్ణ భోజన శాలలో నిద్రించాలని భక్తులకు తెలిపారు.వందలమంది భక్తులు శ్రీమఠం అన్నపూర్ణ భోజన శాలలో ఆశ్రయం పొందారు. తమకు ఆశ్రయం కల్పించిన పీఠాధిపతికి,శ్రీమఠం సిబ్బందికి భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్రమంగా కర్ణాటక మద్యాన్ని.. కలిగి ఉన్న వ్యక్తి అరెస్ట్

**కౌతాళం, ఏప్రిల్30, ప్రభాతవార్త ;** అక్రమంగా కర్ణాటక మద్యాన్ని కలిగి ఉన్న మెలిగేరి గోవిందు అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి ఆదివారం విలేకరులకు తెలిపారు. మండలంలోని మేలిగేరి గ్రామానికి గోవిందు అక్రమంగా 90 ఎం.ఎల్. పరిమాణం గల 192 ఒరిజినల్ ఛాయిస్‌డీలక్స్ విస్కీ కర్ణాటక టెట్రా ప్యాకెట్లను కలిగి ఉండగా, స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు చెప్పారు. సదరు వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యం తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు.



## ధనుంజయరెడ్డిని కలిసిన చల్లా విఘ్నేశ్వరరెడ్డి

**అవుకు,ఏప్రిల్30,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అదనపు కార్యదర్శి కె.ధనుంజయరెడ్డిని వైసీపీ నాయకులు చల్లా విఘ్నేశ్వరరెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చల్లా విఘ్నేశ్వరరెడ్డి మాట్లాడుతూ ధనుంజయరెడ్డిని కలవడం చాలా ఆనందంగా ఉందని ఆయనకు బనగానపల్లె నియోజకవర్గం మరియు అవుకు పట్టణ అభివృద్ధిని చేయాలని మరియు సమస్యలను ఆయన వివరించినట్లు తెలియజేశారు. అదే విధంగా ధనుంజయరెడ్డి అభివృద్ధికి సహకరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చల్లా విఘ్నేశ్వరరెడ్డితోపాటు అవుకు మండల ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి, అవుకు మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు.



## నేత్ర పర్వంగా వాసవీ జయంతి వేడుకలు

- ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన వాసవీమాత
- భక్తిశ్రద్ధలతో అమ్మవారి జయంతి వేడుకలు

**గడివేముల, ఏప్రిల్30, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారంనాడు వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను ఆర్యవైశ్య సోదర సోదరీమణుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వసంతలక్ష్మి సత్యనారాయణ శర్మల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అర్చకులు వసంతలక్ష్మి, సత్యనారాయణశర్మలు కార్యక్రమంలో మొదటగా గణపతిపూజ నిర్వహించి, వాసవీమాతకు కుంకుమార్చన, అభిషేకం నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకం నిర్వహించి వాసవీ శతనామావళి పటించారు. కార్యక్రమానికి హాజరైన మహిళలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో వడిబియ్యం సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం మహామంగళ హారతి ఇచ్చి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. విచ్చేసిన వాసవీ అమ్మవారి భక్తులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

